**కథ**

# పెద్దగీత-చిన్నగీత

**మధ్యతరగతి ఇంట్లో మరోరోజు తెల్లవారింది. రేడియోలో ప్రాంతీయ వార్తలు వింటున్నాడు సుదర్శనం. పేపరు బాయ్ ఆరోజు పేపరు పడేసి వెళ్లాడు. రేడియో వార్తలు పూర్తవుతూనే పేపరు తీసుకు తిరగేశాడు సుదర్శనం. మొదటి పేజీ రొటీన్ వార్తలు చదివాక, రెండో పేజీలో బాక్స్ కట్టిన ఒక న్యూస్ అయిటమ్ మీద ఆగిపోయింది అతని చూపు.**

నమ్మశక్యంగా లేదతనికి. ఒకటికి రెండుసార్లు పట్టి పట్టి చదివాడా వార్తని: తాను చదివిన వూరు పేర్లు తప్పుకావని నిర్ధారించుకున్నాక, గావుకేకతో పిలిచాడు తన భార్య భారతిని, ''భారతీ, యిలారా! ఇది చదువు'' అంటూ.

భారతి హాల్లోకి వస్తూనే, భర్త ముఖంలో ఆదుర్దాని చూసి యింకేం మాట్లాడకుండా పేపరు అందుకుని, తానూ చదివిందా వార్తని. ''అయ్యో, యిదేం ఘోరమండీ, నమ్మలేకపోతున్నాను. రాసిందంతా నిజమేనంటారా?''

''నాకూ అలానే అనిపిస్తోంది భారతీ. కానీ, యింటిపేర్లతో సహా అన్నీ కచ్చితంగా రాశాడు చూడు''

''ఫోను చేసి చూడండొకసారి''

''అదే నేనూ అనుకుంటున్నాను. ఫోను నంబర్ల బుక్కిటివ్వు''

భారతి పుస్తకం తెచ్చి యిచ్చేలోపునే ఫోను రింగయింది. సుదర్శనం అందుకున్నాడు ఫోను ''హలో''

''హలో నేనేరా సుదర్శనం, భానుమూర్తిని. ఇవాల్టి పేపరు చూశావా? ఏవిటీ మీ తోడల్లుడూ? బోర్డు తిప్పేశాడూ?''

''నేనూ యిప్పుడే చూశానన్నయ్యా. అదే నాకూ నమ్మకం కుదరటం లేదు. ఫోను చేసి మాట్లాడుదామనుకుంటున్నా''

''మొన్నటి వరకూ బాగానే వుందని చెప్పావుకదరా అతని బిజినెస్సు. ఇంతలో ఏమయిందట?''

''నాకూ తెలియటం లేదు. వివరాలన్నీ తెలిశాక మాట్లాడతాను నీతో''

''ఏం వర్రీ కాకు. ముందు అసలు విషయం కనుక్కో. భారతి ఎలా వుంది? కంగారుపడొద్దని చెప్పు'' ఫోను పెట్టేశాడు భానుమూర్తి.

ఇటుతిరిగి భారతి వంక చూశాడు సుదర్శనం. ఆమె కళ్లల్లో సన్నని నీటిచార ''దిగులుపడకు భారతీ. నేనున్నాగా, అన్నీ కనుక్కుంటా'' అన్నాడు సుదర్శనం.

ఆ తరువాత అరగంటసేపు అతను ఫోన్లు చేస్తూనే వున్నాడు. అతని తోడల్లుడి సెల్ కట్టేసి వుంది. వాళ్లమ్మాయి, అల్లుడు ఫోను ఎంగేజ్ టోన్ వస్తోంది. బావమరదుల ఫోన్లు, సెల్ నంబర్లూ ఏవీ, కలవటం లేదు. విసుగెత్తి ఫోను పెట్టేయగానే రింగయింది.

''నేను బాబాయ్‌గారూ, దీపని మాట్లాడుతున్నాను'' తోడల్లుడి కూతురు గొంతు వినగానే సుదర్శనం గాభరా సగం తగ్గింది.

''ఏమ్మా దీపా..ఏమయిందిరా?..ఏం జరిగిందంతా?''

''డాడీ నిన్న మధ్యాహ్నం నుంచీ కనిపించటం లేదు బాబాయ్‌గారూ. మమ్మీ కూడా ఎక్కడుందో తెలియటం లేదు. నాలుగు రోజుల క్రితం యిద్దరూ యిక్కడకు వచ్చి వెళ్లారు. అనుకోలేదు యిలా జరుగుతుందని''

నా పక్కనే నుంచున్న భారతికి యిదంతా అర్థం కాక, ఫోను లాక్కుంది. ''దీపా, అసలేం జరిగిందే? అమ్మెక్కడుంది? నాన్నెక్కడ?''

''ఏమో ఆంటీ, డాడీ నిన్న మధ్యాహ్నం లాయరు దగ్గరకెళ్లినట్టు తెలిసింది. అంతే, ఆ తర్వాత నించీ ఎక్కడున్నారో తెలియడం లేదు. మమ్మీ కూడా యింట్లో లేదట. ఇల్లు తాళం వేసి వుందంటున్నాడు మామయ్యకి ఫోన్ చేస్తే''

''అసలు లాయరు దగ్గరకెందుకెళ్లారు?''

''డాడీ వద్దు వద్దంటున్నా వినకుండా మిగిలిన పార్టనర్స్ అందరూ ఐపీ పెట్టడానికని లాయర్‌ని కలిశారట. ఇంకా ఐపీ గ్రాంటయినట్టు కాగితాలు రాకుండానే వూళ్లో అందరికీ తెలిసిపోయి, ఆఫీసు మీదకి గుంపుగా వచ్చారట, చిట్స్ డబ్బులు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు తిరిగి యిచ్చేయమని. ఇలా గొడవ జరుగుతుందని తెలిసే డాడీ ఎటో వెళ్లిపోయారట''

''మరి అమ్మ ఎక్కడికెళ్లినట్టు?'' ఆదుర్దాగా అడిగింది భారతి.

''మమ్మీ, డాడీ కలిసే వెళ్లారో లేదో కూడా తెలియదు'' సన్నగా ఏడుపు మొదలయింది దీప గొంతులో.

''బాధపడకు, అందరం వున్నాంగా, భయపడకు'' కళ్లు ఒత్తుకుంటూనే దీపకు ధైర్యం చెపుతోంది భారతి.

ఆ తరువాత గంటసేపట్లో ముగ్గురు బావమరదుల నించీ ఫోన్లు వచ్చాయి. ముగ్గురూ తమకు తెలిసిన విషయాలు చెప్పేసరికి జరిగిన విషయం పూర్తిగా అర్థమయింది సుదర్శనానికి.

తోడల్లుడు సీతాపతి దాదాపు పన్నెండు సంవత్సరాలయింది చిట్స్, ఫైనాన్స్ వ్యాపారం మొదలు పెట్టి. ఏ విషయం గురించయినా ఎదుటివాళ్లు బాధపడితే కరిగిపోయే మనస్తత్వం అతనిది. తన దగ్గర ఆస్తులు తాకట్లు పెట్టిన డబ్బులతో తాగితం దనాలాడే మగాళ్ల భార్యలు వచ్చి మొత్తుకుంటే వడ్డీ వదిలేసి, అసలు వసూలయితే చాలు, వాళ్ల పత్రాలు వాళ్లకిచ్చేసేవాడు. ఈ విషయాలన్నీ సీతాపతి చెప్పగా తెలిసినవే సుదర్శనానికి. వ్యాపారంలో అతని తెలివికి విస్తుపోయేవాడు సుదర్శనం. ఇప్పుడిలా జరగడానికి కారణం, తోటి వాటాదారుల కుతంత్రమే అనిపించిందతనికి.

ఆలోచిస్తూనే తయారయి ఆఫీసుకు బయలుదేరాడు సుదర్శనం. తన ఆలోచనల్లో మునిగితేలుతూనే లంచ్ బాక్స్ సర్దింది భారతి. నిద్ర నుంచి లేచిన కొడుకు రవికి ఎవరూ చెప్పకుండానే విషయం అంతా అర్థమయింది.


సాయంత్రం నాలుగు గంటలు అవుతుండగా భారతి నుండి ఫోను వచ్చింది, సుదర్శనానికి ''మీరు అర్జంటుగా యింటికి రండి. చాలా గడ్డుగా తయారయింది పరిస్థితి. నాకేం పాలుపోవడం లేదు'' అంటూ. గంట పర్మిషన్ పెట్టి యింటికి బయలుదేరాడు సుదర్శనం.

భారతి కళ్లు తుడుచుకుంటూ మంచం మీద పడుకుని వుంది. ''ఇంకా ఏమయినా తెలిసిందా భారతీ, మరీ యింత డీలాపడిపోయావు?'' అడిగాడతను.

''మీరు ఆఫీసుకి వెళ్లాక వచ్చిన ఫోన్లు వింటుంటే గాబరా వచ్చేస్తోంది. మామయ్యని పోలీసులు అరెస్టు చేశారట. అక్క కూడా బిజినెస్‌లో పార్టనర్ కాబట్టి తన కోసం కూడా వెతుకుతున్నారట. అది ఎక్కడుందో ఎవరికీ తెలియదు. అన్నయ్యల్ని, అమ్మనీ కూడా పోలీసులు స్టేషన్‌కి తీసుకెళ్ళి బెదిరించారట ఇంటి అల్లుడి గుట్టు మీకు తెలియదా అంటూ. దీప అరగంట క్రితం ఫోను చేసి, యివన్నీ చెప్పి మీకోసం అడిగింది మీతో మాట్లా

డాలని. నాకు తల తిరిగిపోతోంది అన్నీ విని. ఏదో ఒకటి చేయండి'' అంటూ బావురుమంది భారతి.

వెంటనే దీపకు ఫోను చేశాడు సుదర్శనం. ''బాబాయ్‌గారూ, మీకు హోం మినిష్టరు పిఏ తెలుసా?''



''ఎందుకూ?''

''ఊళ్లో డిపాజిటర్లు అందరూ పోలీసు రిపోర్టు యిచ్చారట. డాడీ మీద పోలీసులు ఛీటింగ్ కేసు పెట్టారు. కేసు వివరాలన్నీ యిక్కడి నుంచి హోం మినిష్టరుకి పంపుతారట. ఆయన దృష్టికెళితే తప్పక సిబిఐకి కేసు అప్పగిస్తారట. అప్పుడు బయటపడటం చాలా కష్టం అవుతుందట. హోం మినిష్టరుకి, సీఎంకీ కూడా ఒకేసారి కాపీలు వెళతాయని అంటున్నారు. మీరు పీఏలతో మాట్లాడి రిపోర్టులు మినిష్టర్ల దృష్టికి పోకుండా చూడగలరా?''

''ఆ లెవెల్లో నాకు తెలిసిన వాళ్లు లేరమ్మా, అయినా తప్పకుండా ట్రై చేస్తాను''

ఫోను పెట్టేసి భారతికి అంతా క్లుప్తంగా చెప్పి అన్నయ్య యింటికి వెళ్లాడు సుదర్శనం.

అంతా విని, రెండు నిమిషాలు ఆలోచించి, ''సరే పద, మీ వదిన కజిన్‌కి సి.ఐ. ఒకాయన బావగారవుతారు. ఆయన దగ్గరకెళదాం'' అన్నాడు. ఆరోజు ఒకరు దొరికితే మరొకరు దొరికే వారు కారు సుదర్శనానికి, భానుమూర్తికి. ఇద్దరూ అదే పని మీద ఆ రాత్రి పదకొండున్నర వరకూ స్కూటరు మీద తిరుగుతూనే వున్నారు, భోజనం కూడా చేయకుండా.

మూతపడుతున్న చిట్‌ఫండ్ కంపెనీల విషయంలో హోం మినిష్టరు, సీఎం చాలా సీరియస్‌గా వున్నారని, అటువంటి కేసుల రిపోర్టులు ఆపటం కుదరదని తేల్చి చెప్పేశారు సి.ఐ.గారు. ఆశ చావక, ఆ మర్నాడు ఆఫీసుకి లీవుపెట్టి తనకు తెలిసిన ఫ్రెండ్స్ ద్వారా మినిష్టరుగారి పిఏని కూడా కలిసి విషయం వివరించి ప్రాధేయపడ్డాడు సుదర్శనం. 'చిట్‌ఫండ్స్, ఫైనాన్స్ ఫ్రాడ్ కేసుల వాళ్లు మినిష్టరుగారి నోటీసు నుండి ఈరోజుల్లో ఎవ్వరూ తప్పించుకోలేకపోతున్నారు. న్యూస్ పేపరు వార్త చాలు, కేసులు బుక్కయిపోతున్నాయి ఇక్కడ' పిఏలు, సెక్రటరీ వర్గం అంతా ముక్తకంఠంతో ఒకటే మాట చెప్పారు. ఇక చేసేది లేక వెనుతిరిగాడు సుదర్శనం.

**బి.వి.వి. ప్రసాద్**

ఆ తరువాతి యిరవై, యిరవై అయిదు రోజులూ రోజుకో వార్త గుండెలు బద్దలు కొట్టేది సుదర్శనం కుటుంబానికి. సీతాపతిని, ఆయన పార్టనర్స్‌ను అరెస్ట్ చేసి, రిమాండుకు పంపారు. పోలీసులు దక్కినంత పిండుకుని, సిబిఐకి కేసు బదిలీ చేశారు. పోలీసు జులుంకు హడలెత్తిపోయి, సంఘటన జరిగిన మొదటివారం అంతా అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన సీతాపతి అన్నదమ్ములు ముగ్గురూ ఒకరొకరుగా బయట ప్రపంచంలోకి వచ్చారు. అడిగిన వాళ్లందరికీ డబ్బులు తినిపించి సీతాపతి భార్యను అరెస్టు చేయకుండా ఆపగలిగారు. సీతాపతి తరపున గట్టి లాయర్ని మాట్లాడిపెట్టారు. కేసు తీసుకున్న లాయరు సీతాపతికి, అతని భార్య, కూతురు, అల్లుళ్లకు బెయిలు తేగలిగాడు. బెయిలు వచ్చేలోపు సీతాపతి భార్య, కూతురూ భానుమూర్తి యింట్లో మూడోకంటి వాడికి తెలియకుండా కొన్నాళ్లు గడపవలసి వచ్చింది. కేసులు బుక్ చేసి, ఆస్తులకు తాళాలు, సీళ్లు వేశాక, కాస్త శాంతించింది పోలీసు వర్గం. సుదర్శనం, భారతి యిరవై నాలుగ్గంటలూ జరిగిన ఘోరాన్నే తలుచుకుని బాధపడ్డారు. రిమాండులో వున్న సీతాపతికి బిపి ఎక్కువై, తలతిప్పు, జ్వరం, ఛాతీ నొప్పి వచ్చిందని తెలిసి, జైలరు వివరాలు కనుక్కొని, అతనితో హోం మినిస్టరు పిఏ చేత మాట్లాడించి మందులిప్పించే ఏర్పాటు చేశాడు సుదర్శనం. వాగులోపడి కొట్టుకుపోతూ రాతి బండకు తగిలి బద్దలు కాబోయిన నావ, తప్పించుకుని బీటలు వారి

ముందుకు సాగుతున్నట్టనిపించింది సుదర్శనానికి సీతాపతి స్థితి చూసి.

ఆరోజు ఆదివారం. మధ్యాహ్నం భోజనం చేసి సుదర్శనం, భారతి విశ్రాంతిగా మంచం మీద కూర్చున్నారు.

సరిగ్గా మూడు సంవత్సరాల క్రితం ఒకరోజు యిక్కడే కూర్చుని తీసుకున్న నిర్ణయానికి ఫలితం యింత వికృతంగా వుంటుందని అనుకోలేదు ఆరోజు యిద్దరూ.

రవి డిగ్రీలో చేరగానే అతని పీజీ చదువుకోసమని కొంత డబ్బు పొదుపు చేయాలనుకున్నారు సుదర్శనం, భారతి. మధ్యతరగతి మనస్తత్వంతో చాలా రకాల పొదుపు పథకాలు స్టడీ చేశారు.

బ్యాంకు వడ్డీలతో పెరిగే గొర్రెతోక పెరుగుదల నచ్చలేదు వాళ్లకి. చీటి పాటల్లో చివరి నెలల్లో జరిగే మోసాల గురించి విని, అదీ కాదనుకున్నారు.

ఒకసారి సీతాపతి పనిమీద హైదరాబాదు వచ్చినప్పుడు సమస్య విని పరిష్కారం చూపించాడు. ''ఎందుకు ఈ విషయం గురించి తలలు బద్దలు కొట్టుకుంటారు? మన కంపెనీలో ఫిక్సెడ్ డిపాజిట్ స్కీములు వున్నాయి కదా. డిపాజిట్ చేసి, మూడు సంవత్సరాలు కళ్లు మూసుకుంటే డబలౌతుంది ఎమౌంట్. పాంప్లెట్ యిస్తాను, చూడండి'' అంటూ బ్రీఫ్‌కేసులోంచి కొన్ని రంగుల కాయితాలు తీసిచ్చాడు.

కాలిక్యులేటర్‌తో కొన్ని లెక్కలు కూడా చేసి యిద్దరికీ చూపించి, ''మీ యిష్టం, ఆలోచించుకుని, ఏదనుకుంటే అలా చేయండి'' అని చెప్పి వెళ్లిపోయాడు.

కాగితం, కలం అందుకుని, సీతాపతి యిచ్చిన కాగితాలు యిద్దరి మధ్యన పెట్టుకుని పూర్తిగా ఒక పూట సేపు లెక్కలు కట్టుకున్నారు భార్యాభర్తలిద్దరూ. ఆ తరువాత రెండు రాత్రులు ఆలోచించాడు సుదర్శనం.

అప్పుచేసి, స్కీములో పెట్టి, మూడు సంవత్సరాలు ఎదురుచూశాక కుడిఎడమయితే? గుండె ఝల్లుమంది అతనికి.

కానీ కొడుకు పై చదువులకి ఖర్చుపెట్టలేక వూరుకుంటే వాడి భవిష్యత్తు? తనలాగే మళ్లీ అతుకుల బొంత బ్రతుకేనా వాడిదీను? ఆ ఆలోచనే భరించలేకపోయాడతను.

అయినా డబ్బు దాస్తున్నది ఎవరి దగ్గర? తన భార్యకు రక్తంలో రక్తం వాళ్ల అక్క. భారతికి రక్తసంబంధీకుడు సీతాపతి. తన అత్తగారికి స్వయానా తమ్ముడు. తనకు అన్యాయమన్నది జరగదు.

ఇరవై సంవత్సరాల నుంచి తను సంపాదిస్తున్న ప్రతి రూపాయి వెనుక ఎన్నెన్ని చెమట చుక్కలున్నాయో సీతాపతికి పూర్తిగా తెలుసు.

ఆలోచనలన్నీ ఒక కొలిక్కి వచ్చిన రోజున సీతాపతి దగ్గర డిపాజిట్ చేయాలనుకున్న మొత్తానికి డీడీ తీసి, మంచిరోజు చూసుకుని సీతాపతి వూరికి బయలుదేరి వెళ్లారు భారతి, సుదర్శనం. తను కాగితం మీద చేసిన గుణకారాలను నమ్మి డీడీ తీయలేదు సుదర్శనం. సీతాపతి 'నిజాయితీ'పరుడని తొంభై శాతం నమ్మాడు. లెక్కల్ని అతను నమ్మింది పది శాతం మాత్రమే.

రవి పీజీలో చేరేనాటికి ఆ డబ్బు రెట్టింపయ్యేలా లెక్కలు కట్టి ఆ స్కీములో జమ చేయించారు. ''మావయ్యా, పేరంటే రవి పేరు పెట్టలేదుకానీ, ఈ డబ్బంతా వాడి చదువుకే. సరిగ్గా వాడు పీజీలో చేరే రోజున నేను యిలా వచ్చి, అలా డబ్బు పట్టుకెళ్ళేలా వుండాలి. అలా ఏర్పాటు చెయ్యి'' డీడీ అతనికిస్తూ అన్నది భారతి.

''ఇది నీ డబ్బు భారతీ. నీకు ఎలాంటి అడ్డంకులూ వుండవ్. అయినా పరాయిదానివా నువ్వు ఇన్ని భయాలు పెట్టుకోవడానికి?'' అన్నాడు సీతాపతి.

అనుకున్నదొకటి, అయినదొకటి అనిపించి నిట్టూర్చింది భారతి.

''అంత వివరంగా చెప్పి యిచ్చాం కదండీ మావయ్యకి ఆ డబ్బు. మన అవసరాలు గుర్తుండి తిరిగి యివ్వడంటారా? వడ్డీతో కలిపి క్రిందటి నెలకి లక్ష రూపాయలయింది''

''అందరి గురించీ ఆలోచించినట్టు ఆలోచించడు సీతాపతి నా గురించి. భయాలు పెట్టుకోకు'' అన్నాడు సుదర్శనం.

''ఏమో, మావయ్యని కలిసినప్పుడు తెలియాలిక'' ఎటో చూస్తూ అన్నది భారతి.


ఆరోజు సీతాపతి ఫోను చేశాడు. అల్లుడితో సహా అందరూ తిరుపతి వెళుతున్నామని, తిరుగు ప్రయాణంలో సుదర్శనం యింటికి వస్తారని.

వాళ్లు వచ్చేరోజు దగ్గర పడుతున్నకొద్దీ సుదర్శనం, భారతి మాట్లాడుకుని, మానసికంగా సిద్ధపడ్డారు తమ డబ్బు గురించి అడగాలని. సీతాపతి అసలే కృంగిపోయి, నలిగిపోయి వున్నాడని, అతని మనసు నొప్పించకూడదని ఒకళ్లనొకళ్లు హెచ్చరించుకున్నారు.

సీతాపతి కుటుంబంతో దిగాడు. వాళ్ల హుషారు చూసి, భారతి, సుదర్శనం ఒకళ్లనొకళ్లు మౌనంగా చూసుకున్నారు

## అన్నీనాకు నచ్చినవే!

**తారలేసుకునే డ్రెస్సులపై అభిమానులు ఎక్కువ ఆసక్తి కనబరుస్తారు. ఈ సంగతే ప్రియాంకాని అడిగితే 'నేనెప్పుడూ నా అందాన్ని ప్రతిబింబించే డ్రెస్సులకే ప్రాధాన్యతనిస్తాను. నా డ్రెస్సులు అన్నీ నాకు నచ్చినవే ఉంటాయి. డార్క్ కలర్స్ అంటే నాకు చచ్చేంత ఇష్టం. సినిమాల్లోలాగా బట్టల్లో పొదుపు పాటించను. అలా అని పాతకాలపు డ్రెస్సుల్ని కట్టుకోను. ఎప్పుడూ వెరైటీని కోరుకుంటాను. ఎందుకంటే సినిమా అనేది ప్రేక్షకుల్ని అలరించాలి. అలాంటప్పుడు కొన్ని సర్దుబాట్లు తప్పనిసరి' అంటోందీ అందాలనెరజాణ. అన్నట్టు ఇప్పుడున్న తారల్లో కాస్త సెక్సీ డ్రెస్సులు ధరించే తారగా పేరు తెచ్చుకుంది ప్రియాంకాచోప్రానే.**



అర్థంకాక.

అసలేం జరగనట్టు, అనుకున్నదే జరిగినట్టు, బాధపడాల్సిందేమీ లేనట్లు వున్నాయి సీతాపతి కబుర్లు. జరిగిన విషయం చాలా క్లుప్తంగా సినిమా కథలా చెప్పాడు.

అతను చెప్పిన కథలో తన భార్య తప్ప, అందరూ తనకు విలన్లే. 'లాయరు చూసుకుంటాడిక. పూచిక పుల్లతో సహా తిరిగొస్తుంద'ని ధీమాగా చెప్పాడు. సుదర్శనానికే ధైర్యం చెపుతున్నట్లున్నాయి అతని కబుర్లు.

మూడు రోజులు ఆ కబుర్లు వినీ వినీ, యిక సీతాపతి తనంత తానుగా తమ డబ్బు ప్రస్తావన తీసుకురాడనిపించి, దంపతులిద్దరూ అతన్ని కూర్చోపెట్టి, ఆ మూడు సంవత్సరాలు లోన్లు తీర్చడానికి ఖర్చులు తగ్గించుకుని ఎలా ముక్కుమూసుకు బ్రతికిందీ వివరించి, చివరకు అడిగారు ''రవికి పీజీ సీటుకి దాదాపు లక్షన్నర కట్టాలి మరో నాలుగైదు నెలల్లో. మా లక్ష రూపాయలూ తిరిగి యిచ్చే ఏర్పాటు చేయండి'' అని.

''అదెంత పని? పోయింది పోగా కోర్టు కేసు తేలేసరికి నా చేతికి దగ్గర దగ్గర కోటిన్నర ఆస్తి తిరిగొస్తుంది'' అని చెప్పి వూరుకున్నాడు సీతాపతి. గాల్లో నల్లటి మబ్బుని చూపించి, 'దాన్నిండా నీళ్లే. బిందె సిద్ధం చేసుకోండ'న్నట్టు వినిపించిందా మాట భారతి, సుదర్శనంలకు.

ఇక అంతకంటే కఠినంగా అడగలేకపోయారా దంపతులు. మనసున్న మనుషులు భారతి, సుదర్శనం-సుఖపడరు.

అంతరాత్మను సమాధి చేసేసి, బ్రతకనేర్చినవాడు సీతాపతి. సుఖాలకు కొదవలేదతనికి. రెండు నగ్న సత్యాలకు ప్రతీకలు ఆ రెండు కుటుంబాల జీవితాలు.

ఆ తరువాతి ఆరు నెలల్లో చాలా ప్రయత్నాలు చేశారు భారతి, సుదర్శనం డబ్బు తిరిగి యివ్వమని, పోనీ తిరిగి యివ్వటం గురించి సీతాపతిని ఏదో ఒకటి చెప్పమని. అత్తగారి చేత అడిగించాడు సుదర్శనం. సీతాపతి అన్నదమ్ముల చేత, అక్కచెల్లెళ్ల చేత అడిగించాడు.

ఈ రాయబారాల గురించి తెలిసిన దీప ''ఆంటీ, బాబాయిలిద్దరూ పైసా పైసా లెక్కలు కట్టి కూడబెడతారు. ఆ దాచిందంతా ఏం చేసుకుంటారట? ఇద్దరూ యిద్దరే పిసినార్లు. కారు కొనుక్కుని తిరిగేంత డబ్బు దాచి వుంటారు యిప్పటికి. ఫ్లాట్ కొన్నాక కూడా మా డాడీ దగ్గర యాభై వేలు స్కీములో దాచారంటే, గుట్టుగా యింకెంత దాచారో'' అంటూ వాదనకు దిగేది అందరితో.

పీఏలు తెలుసా, పోలీసుల్లో ఎవరయినా తెలుసా అని ఫోనులో అడిగిన ఆనాటి దైన్యం లేదు దీప గొంతులో ఈరోజు.

సీతాపతి కూడా సుదర్శనం తరపున అడగడానికొచ్చిన కొందరి దగ్గర ముక్తసరిగా మాట్లాడినా, చివరకొకరోజు భారతి తల్లి దగ్గర విరుచుకుపడ్డాడట ''తన డబ్బేదో గుట్టలు గుట్టలు దాచాడనుకుంటున్నాడా ఈయన నా దగ్గర? వడ్డీతో కలిపి పోగయింది ఎంత? తీరా చూస్తే ఒక లక్ష. పది, యిరవై, యాభై లక్షలు కూడా స్కీముల్లో నా దగ్గర పెట్టినవాళ్లున్నారు.

వాళ్లందరి ముందూ యితనెంత? ఆ పెద్దగీతల ముందు ఆఫ్టరాల్ ఓ చిన్నగీత. తెలుసుకోమను. నా దగ్గర వున్నప్పుడు పారేస్తాను. నన్నిలా విసిగించొద్దని చెప్పు'' అని.

అత్తగారు చెప్పిందంతా విని నిర్ఘాంతపోయాడు సుదర్శనం.

తల తిరిగిపోయింది భారతికి.

డబ్బును తూటాగా చేసి గురి చూసి కొడితే రక్త సంబంధాలు, హక్కులు, అనుబంధాలు, ఆప్యాయతలు.. అన్నీ తునాతునకలైపోతాయని తిరుగులేని రుజువు చూపించాడు సీతాపతి.

ఉన్న అపోహలన్నీ విడిపోయాక, 'బిజినెస్ మాగ్నెట్' సీతాపతి విశ్వరూపం స్పష్టంగా కనిపించింది సుదర్శనానికి.

## నేను నమ్మను

**నమ్మకం మనిషిని ముందుకి నడిపిస్తుందంటారు. అయితే కొన్నిసార్లు ఆ నమ్మకమే కొన్ని ఇబ్బందుల్ని కూడా తెచ్చిపెడుతుంది. సల్మాన్ విషయంలో ఐశ్వర్యారాయ్‌కి ఎదురైన అనుభవం ఇలాంటిదే. అయితే తాను సినిమా తారల గురించి మాట్లాడే నెంబర్ గేమ్ గురించి పట్టించుకోనంటోంది. 'మిస్ వరల్డ్‌గా ఎన్నికైనప్పటి రోజులు, పరిస్థితులు వేరు. ఆ తరువాత హీరోయిన్‌గా కొత్త జీవితాన్ని ప్రారంభించాను. ఇండస్ట్రీకి కొత్తగా వచ్చిన నాకు ఫలానా హీరోయిన్ నెంబర్‌వన్ అన్న మాటలు చాలాసార్లు, చాలా సందర్భాలలో విన్పించాయి. అయితే వాటిని నేను నమ్మను. ఎక్కడైనా సామర్థ్యం ఉంటేనే ముందుకి వెళ్లగలం. నెంబర్‌వన్‌గా ఎదగడం కంటే ఆ స్థానాన్ని నిలబెట్టుకోవడం చాలా కష్టం' అని చెప్పుకొచ్చింది ఈ అందాలభామ.**



తన స్వేదంతో తడిసిన ప్రతి పైసానూ పేర్చి నిజాయితీగా తను గీసుకున్న వంకర్లు లేని 'చిన్నగీత' సుదర్శనం జీవితం.

'తనకు తెలిసిన ఆ పెద్ద గీతల ముందు ఈ చిన్నగీతకున్న విలువ గుర్తించలేని సీతాపతికి ఈ సత్యం ఎలా అర్థం అవుతుంది?' అస్పష్టంగా తనలో తను గొణుక్కున్నాడు సుదర్శనం.